
67వ వార్డులో నివాళులర్పిస్తున్న డీసీఎంఎస్ చైర్‌పర్సన్ చినతల్లి


70వ వార్డులో చీరలు, దుప్పట్లు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ చందు, మంత్రి రాజశేఖర్


భెల్‌లో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న హెచ్ఆర్ ఏజీఎం రాజు


ఆటోనగర్ ఐలాలో అంబేడ్కర్ చిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఐలా కమిషనర్ సూర్యనారాయణ

క్లుప్తంగా

డ్రైనేజీల్లో పూడికతీత


డ్రైనేజీలో చెత్త తొలగింపును పర్యవేక్షిస్తున్న ఏఎంహెచ్‌వో కిరణ్ కుమార్

సాక్షి ఎఫెక్ట్..

అక్కిరెడ్డిపాలెం: అక్కిరెడ్డిపాలెం పరిధిలో డ్రైనేజీల్లో పూడికలను అధికారులు శుక్రవారం దగ్గరుండి తీయించారు. అక్కిరెడ్డిపాలెం, రాంనగర్‌లలో డ్రైనేజీల్లో పూడిక పేరుకుపోయి దుర్గంధం, దోమలతో స్థానికులు పడుతున్న ఇబ్బందులపై సాక్షిలో శుక్రవారం 'అస్తవ్యస్తంగా డ్రైనేజీలు' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన గాజువాక ఏఎంహెచ్‌వో డాక్టర్ కిరణ్ కుమార్ రాంనగర్‌లో సర్వీసు రోడ్డు పక్కనున్న మురుగు కాలువలో పూడికలను జేసీబీ ద్వారా తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. వ్యర్థాలను కాల్వలో వేయవద్దని రోడ్డు పక్కన దుకాణాలు ఏర్పాటు చేసుకున్న వ్యాపారులను హెచ్చరించారు. తప్పనిసరిగా చెత్త డబ్బాలను ఏర్పాటు చేసుకోవాలని ఆదేశించారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

సత్యసాయి సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం


చలివేంద్రం ప్రారంభిస్తున్న నుపుర్ భట్

ఉక్కునగరం: స్థానిక సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో శుక్రవారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉక్కు జనరల్ ఆస్పత్రి బస్టాప్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని వి స్టీల్ మహిళా సమితి అధ్యక్షురాలు నుపుర్ భట్ ముఖ్య అతిథిగా ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ 25 ఏళ్లుగా క్రమం తప్పకుండా సత్యసాయి సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వేసవికాలంలో ప్రయాణికుల దాహార్తి తీర్చడానికి మజ్జిగ పంపిణీ చేయడం సత్యసాయి సంస్థల సేవానిరతికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సమితి కన్వీనర్ జి.రామకృష్ణ, సత్యసాయి ప్రతినిధులు కె.ఎస్.ఎన్. రాజు గౌరి, ఎన్. రేఖ, ఎం. పద్మ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ, సీపీఎం ప్రచార భేరి


పాదయాత్రలో పాల్గొన్న సీపీఎం, సీపీఐ నాయకులు

గాజువాక : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో ప్రచారభేరి పాదయాత్రను ఆ పార్టీల నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గాజువాక వందడుగుల రోడ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రారంభమైన ఈ పాదయాత్ర మీ సేవ రోడ్డు, చినగంట్యాడ మీదుగా కణితి రోడ్ వరకు కొనసాగింది. పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజలపై భారాలు మోపడంతో పాటు ప్రభుత్వరంగాన్ని విచ్ఛిన్నం చేస్తున్న మోదీ ప్రభుత్వాన్ని దింపేందుకు ప్రజలు సిద్ధం కావాలని పార్టీల నాయకులు ఎం.రాంబాబు, కసిరెడ్డి సత్యనారాయణ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఎల్లేటి శ్రీనివాసరావు, శ్రీనివాస రాజు, జి.ఆనంద్, కె.అచ్చుతరావు, తాండ్ర కనకరాజు, అప్పారి విష్ణుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

బడుగుల ఆశాజ్యోతి అంబేడ్కర్

- ఘనంగా రాజ్యాంగ నిర్మాత జయంతి
- వాడవాడలా ఘన నివాళి


అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న దామా సుబ్బారావు, సీఐ శ్రీనివాసరావు


అంబేడ్కర్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్ వంశీరెడ్డి


అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్ భట్, ఉన్నతాధికారులు


కాకతీయ జంక్షన్‌లో అంబేడ్కర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గురుమూర్తిరెడ్డి, కార్పొరేటర్లు


గాజువాక స్టేషన్‌లో సిబ్బందికి మజ్జిగ అందజేస్తున్న డీసీపీ ఆనందరెడ్డి


స్టీల్ వైఎస్సార్‌టీయూసీ కార్యాలయంలో నివాళులు

గాజువాక : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్మిక సంఘాల నాయకులు, విద్యా సంస్థల నిర్వాహకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు.

➡ గాజువాక ఎస్సీ, ఎస్టీ, అసోసియేషన్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ జయంతిని బీసీ రోడ్ కాకతీయ జంక్షన్‌లో ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు గంట్యాడ గురుమూర్తి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్లు తిప్పల వంశీరెడ్డి, బొడ్డు నర్సింహపాత్రుడు, మహ్మద్ ఇమ్రాన్, నాయకులు మంత్రి రాజశేఖర్, ఎస్ఎండీ గౌస్, కసిరెడ్డి సత్యనారాయణ, మార్టుపూడి పరదేశి, గొందేశి మహేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

➡ 66వ వార్డు ఇందిరా కాలనీలో కార్పొరేటర్ మహ్మద్ ఇమ్రాన్ రాజ్యాంగ నిర్మాత విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం చలివేంద్రాన్ని ప్రారంభించారు. నాయకులు ఎస్ఎండీ గౌస్, అలియా నురాని, పెదిరెడ్ల ఈశ్వరరావు, దుబాయ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

➡ 67వ వార్డులో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అంబేడ్కర్ జయంతి కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్‌పర్సన్ పల్లా చినతల్లి, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు పాల్గొన్నారు. వివిధ పార్టీలు, సంఘాల నాయకులు తుంపాల శ్రీరామ్మూర్తి, పల్లా పెంటారావు, జి.శంకరరావు, గోపీచంద్, ఎ.దాలిరాజు తదితరులు పాల్గొన్నారు.

➡ 70వ వార్డు ఎర్రగడ్డ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఉరుకూటి చందు, ఐఎన్‌టీయూసీ నాయకుడు మంత్రి రాజశేఖర్ పాల్గొని, రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. అనంతరం పేదలకు చీరలు, దుప్పట్లు, విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రం అధ్యక్షుడు పైడికొండ, సుజాత ఆస్పత్రి ఎండీ డాక్టర్ రాంబాబు, నాయకులు గంధం వెంకటరావు, ఎల్.వి. రమణయ్య, రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

➡ డ్రైవర్స్ కాలనీ దరి ఎల్‌బీఎస్ నగర్‌లో ఎస్సీ, ఎస్టీ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ డీఈవీ అప్పారావు రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. అసోసియేషన్ నాయకులు బి.నాగ రాజు, బి.ఈశ్వరరావు, మట్ట సూర్యనారాయణ, ఎం.రాజు, చిరుకుల సూరిబాబు, బి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: భారతరత్న అంబేడ్కర్ జయంతిని బీహెచ్ఈఎల్‌లోని అంబేడ్కర్ పార్క్‌లో నిర్వహించారు. డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహానికి ఏజీఎం (హెచ్ఆర్) ఎం.వి.ఎస్.ఎన్.రాజు పూలమాల వేసి, నివాళులర్పించారు. ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కొల్లి దేముడు, అధికారులు పి.కె.మిశ్రా, కె.చంద్రశేఖర్, ఎ.మధుసూదన్, యూనియన్ నాయకులు ఉరుకూటి బాబూరావు, జి.టి.పి.ప్రకాష్, ఎస్.సాహు తదితరులు పాల్గొన్నారు.

➡ ఆటోనగర్‌లోని వాసీవా భవనంలో అంబేడ్కర్ చిత్రపటానికి ఐలా కమిషనర్ కె.సూర్యనారాయణ పూలమాల వేసి, నివాళులర్పించారు. వాసీవా ఉపాధ్యక్షుడు ఇ.కృష్ణ ప్రసాద్, కార్యదర్శి డి.వినోద్, కోశాధికారి బి.ఎస్.రావు, డి–బ్లాక్ మెంబర్ జి.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

➡ 68వ వార్డు మింది ఎస్సీ కాలనీలో ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు ఇన్‌చార్జి గుడివాడ లతీష్ పాల్గొని, అంబేడ్కర్‌కు నివాళుర్పించారు. గెడ్డం జగన్నాథం, ఒప్పిలి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

➡ 69వ వార్డు హరిజనజగ్గయ్యపాలెంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. పెట్లి అప్పారావు, గుమ్మిడి రామాంజనేయులు, కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

➡ తుంగ్లాంలో ఎస్సీ కాలనీలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ కాకి గోవింద రెడ్డి పాల్గొని, రాజ్యాంగ నిర్మాతకు నివాళులర్పించారు. అక్కిరెడ్డిపాలెంలో జరిగిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నేలపాటి శ్యాంబాబు, వరదాడ వెంకటరమణ, నేలపాటి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

➡ గాజువాక పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డీసీపీ ఆనందరెడ్డి పాల్గొని, అంబేడ్కర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో మజ్జిగ, మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించారు. గాజువాక సీఐ లంకా భాస్కరావు, ఎస్ఐలు కొల్లి సతీష్, ఎం.రవికుమార్, టి.రవికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పెదగంట్యాడ: ప్రజాస్వామ్య పునాదులపై నిలబడ్డ గణతంత్ర పాలన వ్యవస్థకు దిక్సూచిగా నిఘంటువును రూపొందించి స్వేచ్ఛ, సమానత్వం హక్కుల జెండాను దేశ నలుమూలలా ఎగరవేసిన దార్శనికుడు బాబాసాహెబ్ అంబేడ్కర్ అని మాజీ ఎమ్మెల్యే తిప్పల గురుమూర్తిరెడ్డి, 74వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో బీసీ రోడ్డులోని టీఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గొందేశి వెంకటరమణారెడ్డి, మహేశ్వరరెడ్డి, రాజాన వెంకటరావు, నక్క వెంకటరమణ పాల్గొన్నారు.

➡ బాబూ జగ్జీవన్‌రామ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు గంట్యాడ గురుమూర్తి ఆధ్వర్యంలో అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు.

➡ 76వ వార్డు స్వతంత్రనగర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు అధ్యక్షుడు దొడ్డి రమణ అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.

➡ రమాభాయి అంబేడ్కర్ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో 76వ వార్డు పరిధిలోని నడుపూరులో అంబేడ్కర్ విగ్రహానికి కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు, మంత్రి రాజశేఖర్ పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యానందరావు, మంత్రి శంకరనారాయణ పాల్గొన్నారు.

➡ 65వ వార్డు వాంబేకాలనీలోని అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్ సీపీ 65వ వార్డు కమిటీ సభ్యులు మద్దాల అప్పారావు, లోకనాథరావు, నాగిశెట్టి శ్రీను, ఇరోతి గణేష్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఉక్కునగరం: ఉక్కునగరం సెక్టార్–6 అంబేడ్కర్ పార్కులో నిర్వహించిన కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ సీఎండీ అతుల్‌భట్ పాల్గొని, అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. అనంతరం సీఎండీ భట్ సెక్టార్–6లోని బుద్ధ విహార్ ప్రాంగణంలో బోధి మొక్కను నాటారు. డైరెక్టర్ (కమర్షియల్) డి.కె. మొహంతి, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ డాక్టర్ కరుణరాజు, సీజీఎం కె. శ్రీనివాసరావు, జీఎం కె. సంజీవరావు, వివిధ సంఘాలు, అసోసియేషన్ల నాయకులు పాల్గొని అంబేడ్కర్‌కు నివాళులర్పించారు.

➡ సెక్టార్–1 వైఎస్సార్‌టీయూసీ కార్యాలయం వద్ద అంబేడ్కర్ చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి వై. మస్తానప్ప, ఎస్. శ్రీనివాసరెడ్డి, ఎండీ బాషా, కాకర వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

కూర్మన్నపాలెం: 86వ వార్డు కూర్మన్నపాలెం పరిధి వుడా ఫేజ్–1, దువ్వాడ బ్రిడ్జి వద్ద మాటూరి శ్రీనివాసరావు, నవీన్, ప్రవీణ్ డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ నిలువెత్తు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి దామా సుబ్బారావు, దువ్వాడ సీఐ శ్రీనివాసరావు విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో బలిరెడ్డి పెంటయ్య, మోకా ఏడుకొండలు, నందికోళ్ల అప్పారావు, నిమ్మకు రమేష్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

➡ దువ్వాడ సెక్టార్–2లో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి 86వ వార్డు కార్పొరేటర్ లేళ్ల కోటేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. అంబేద్కర్, రాజాన నాయుడు, శ్రీను పాల్గొన్నారు.

➡ 87వ వార్డు కణితి అంబేడ్కర్ కాలనీ, పాత వడ్లపూడి అంబేడ్కర్ పార్కు లక్ష్మీపురం కూడలి వద్ద అంబేడ్కర్ విగ్రహానికి కోమటి శ్రీనివాసరావు, రమాదేవి పాల్గొని నివాళులర్పించారు. దళిత సేన అధ్యక్షుడు పాల్తేరు పెంటారావు, బలిరెడ్డి నాగేశ్వరరావు, గాలి రమణమ్మ తదితరులు పాల్గొన్నారు. వార్డు వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అంబేడ్కర్ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రగడ వేణుబాబు, ముద్దపు దామోదర్, దుగ్గపు దానప్పలు, బొండా గోవిందరాజులు, ఈశ్వరరావు, నరవ రమణ తదితరులు పాల్గొన్నారు.

వీఎంఆర్‌డీఏలో..

దొండపర్తి: వీఎంఆర్‌డీఏ ఆధ్వర్యంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ 132వ జయంత్యుత్సవాన్ని కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కార్యదర్శి సి.హెచ్.రంగయ్య అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మేనేజర్ పి.హేమంత్‌కుమార్, పరిపాలన అధికారులు లక్ష్మీనారాయణ, నాగభూషణ్, సీనియర్ అసిస్టెంట్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అగనంపూడి: దువ్వాడ విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేడ్కర్ చిత్రపటానికి కళాశాల రెక్టార్ వి.మధుసూదనరావు నివాళులర్పించారు. అంబేడ్కర్‌పై నిర్వహించిన వక్తృత్వ పోటీల విజేతలకు బహుమతులు అందించారు. ప్రిన్సిపాల్ బి.అరుంధతి, వైస్ ప్రిన్సిపాల్ మధుసూదనరావు, డీన్ భాస్కరరావు పాల్గొన్నారు.

➡ 85వ వార్డు అగనంపూడి నిర్వాసిత కాలనీ కొండయ్యవలసలోని అంబేడ్కర్ యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో దువ్వాడ సీఐ బి.శ్రీనివాసరావు పాల్గొని అంబేడ్కర్ విగ్రహానికి నివాళులర్పించారు. ముప్పల రవి, పట్టా రామ అప్పారావు, పిళ్లా కొండలరావు, బలిరెడ్డి శ్రీను పాల్గొన్నారు. ఫార్మాసిటీ కాలనీ అంబేడ్కర్ పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వార్డు టీడీపీ అధ్యక్షుడు కర్రి దశేంద్ర, కత్తి తిలక్ తదితరులు పాల్గొన్నారు.

➡ 79వ వార్డు పాత అగనంపూడిలోని మహాత్మా గాంధీ సేవా సంఘం ఆధ్వర్యంలో అంబేడ్కర్‌కు నివాళులర్పించారు. సంఘ అధ్యక్షుడు చిత్తా రామారావు, నాయకులు కోట సుజాత, గంగాధర్, ముత్యాల అప్పారావు పాల్గొన్నారు.


అంబేడ్కర్‌పై నిర్వహించిన వక్తృత్వ పోటీల్లో విజేతకు బహుమతి అందిస్తున్న విజ్ఞాన్ రెక్టార్


కొండయ్యవలస అంబేడ్కర్ యువసేన ఆధ్వర్యంలో నివాళులర్పిస్తున్న నాయకులు, సీఐ


అంబేడ్కర్‌కు నివాళులు అర్పిస్తున్న వీఎంఆర్‌డీఏ కార్యదర్శి రంగయ్య

'జగనన్నే మా భవిష్యత్తు' కు విశేష స్పందన


మాజీ ఎమ్మెల్యే గురుమూర్తిరెడ్డి దంపతులకు స్టిక్కర్లను అందజేస్తున్న కన్వీనర్లు, గృహ సారథులు


ఎల్‌వీ నగర్‌లో మహిళలకు బ్రోచర్ అందజేస్తున్న కార్పొరేటర్ చందు


జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో బ్రోచర్ అందిస్తున్న నాయకులు

పెదగంట్యాడ: మా నమ్మకం నువ్వే జగన్, జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమానికి విశేష స్పందన లభిస్తోంది. వైఎస్సార్‌సీపీ నాయకులు, కన్వీనర్లు, గృహసారథులకు మహిళలు నీరాజనాలు పలుకుతున్నారు.

➡ జీవీఎంసీ 65వ వార్డు వికాస్‌నగర్‌లో నాయకులు శుక్రవారం ఇంటింటికీ వెళ్లి స్టిక్కర్లను పంపిణీ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. పార్టీ నిర్దేశించిన సెల్ నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వడంతో పాటు ఆయా ఫోన్లకు స్టిక్కర్లను అతికించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పులి పెంటయ్య, గంగా ప్రసన్న, ఇమ్రాన్, సత్యం, తులసీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్ పాలనలో పేదలకు న్యాయం

గాజువాక: ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి పరిపాలనలో పేదలకు న్యాయం జరుగుతోందని 70వ వార్డు కార్పొరేటర్ ఉరుకూటి చందు అన్నారు. వార్డు పరిధి ఎల్‌వీ నగర్‌లో శుక్రవారం మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఇంటికి వెళ్లి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మహిళల నుంచి అభిప్రాయాలను తెలుసుకున్నారు. సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేశారు. ఇంటికి జగన్ స్టిక్కర్‌లను అంటించారు. కార్యక్రమంలో నాయకులు భూషణం, కె.ఎస్.నాయుడు, బాబులు నాయుడు, సుధాకర్, గొర్లె నాయుడు, శ్రీరామ్మూర్తి, మురళి, పద్మ, విజయ పాల్గొన్నారు.

అగనంపూడి: 88వ వార్డు మంగళపాలెం జేఎన్ఎన్‌యూఆర్ఎం కాలనీలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్సీపీ వార్డు ఇన్‌చార్జి గంధ్రెడ్డి కనక మహాలక్ష్మినాయుడు, మండల జేసీఎస్ కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, వి.చిట్టెమ్మ, వి.రాజు, శ్యామ్, మడక నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

➡ 79వ వార్డు లంకెలపాలెంలో నిర్వహించిన కార్యక్ర మంలో వార్డు ఇన్‌చార్జ్ అప్పికొండ మహాలక్ష్మి నాయుడు, నాయకులు సుందరపు అప్పారావు, కర్రి నరసింగరావు, నూకేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్కిరెడ్డిపాలెం: 69వ వార్డు వెంకటేశ్వర కాలనీలో శుక్రవారం జగనన్నే మా నమ్మకం కార్యక్రమాన్ని నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు, ఏపీ సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్ బోగాది సన్యాసిరావు ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలపై మహిళల నుంచి అభిప్రాయాలను సేకరించారు. ఇంటికి జగన్ స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో బీసీ డైరెక్టర్ ఈగలపాటి యువశ్రీ, విరోతి రాము, కాకి అప్పలరెడ్డి, సాలాపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

➡ 68వ వార్డు అక్కిరెడ్డిపాలెంలో జగనన్నే మా నమ్మకం కార్యక్రమంలో వార్డు వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి గుడివాడ లతీష్ పాల్గొన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాల బ్రోచర్‌ను అందజేసి, ఇంటికి జగన్ స్టిక్కర్లను అంటించారు. కార్యక్రమంలో చిట్టిబాబు, నేలపాటి సత్యవతి, నంబారు రాజు, తెంటు గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం దిగొచ్చే వరకు ఉద్యమం


దీక్షా శిబిరంలో పాల్గొన్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు ఉద్యమం ఆగదని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు స్పష్టం చేశారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో 792వ రోజు స్టీల్‌ప్లాంట్‌కు చెందిన పలువురు కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. కార్మికులను ఉద్దేశించి పోరాట కమిటీ నాయకుడు అయోధ్యరామ్ మాట్లాడుతూ ప్లాంట్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు ఎన్నో ఏళ్లుగా ఇక్కడ కార్మిక వర్గం ఎంతగానో శ్రమించారన్నారు. లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్నం పెడుతున్న స్టీల్‌ప్లాంట్ లాంటి పరిశ్రమను అమ్మాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నించడం దుర్మార్గమన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించే వరకు వినూత్న రీతిలో పోరాటాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, సంస్థలోని కార్మికులు పాల్గొన్నారు.

నేడు ఉక్కు సంకల్ప పాదయాత్ర


పెదగంట్యాడ: విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా విశాఖ ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 15న నిర్వహించనున్న ఉక్కు సంకల్ప మహా పాదయాత్రకు తరలిరావాలని ఐఎన్‌టీయూసీ నాయకుడు కురందాస్ వంశీకృష్ణ పిలుపునిచ్చారు. జీవీఎంసీ 75వ వార్డు సీతా నగరంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శనివారం ఉదయం 6 గంటలకు నడుపూరు గాంధీపార్కు నుంచి ఈ యాత్రకు శ్రీకారం చుట్టనున్నా మని చెప్పారు. సింహాచలం దేవస్థానం వరకు యాత్ర ఉంటుందన్నా రు. ఉక్కు నిర్వాసితులు, కాంట్రాక్ట్ కార్మికులు, ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై పాదయాత్రను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ముసిరి శ్రీనివాస్, నమ్మి అప్పారావు, నమ్మి అప్పలనాయుడు, సింహాచలం, వియ్యపు చంద్రరావు, కణితి అప్పలరాజు, నక్క అప్పారావు, సమ్మిడి పైడయ్య తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక వారోత్సవాలు ప్రారంభం

పెదగంట్యాడ: అగ్నిమాపక వారోత్సవాలు శుక్ర వారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పెదగంట్యాడలోని అగ్నిమాపక కేంద్రంలో కరపత్రాల ను ఆవిష్కరించారు. అనంతరం అగ్నిప్రమాదాల్లో మృతి చెందిన వారికి నివాళులర్పించారు. అగ్నిమాపక దళ జిల్లా ఇన్‌చార్జి అధికారి పీఎస్ నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ నెల 14 నుంచి 21 వరకు వారోత్సవాలు నిర్వహించనున్నామని చెప్పారు. అగ్నిప్రమాదాలు సంభవించినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ వారం రోజుల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. అగ్నిప్రమాదాల నివారణపై ఇప్పటికే కరపత్రాలు ముద్రించి పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో అగ్నిమాపకదళ సిబ్బంది పాల్గొన్నారు.


కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న అధికారులు, సిబ్బంది

ప్రజలకు సకాలంలో ఆరోగ్య సేవలు


ర్యాలీలో పాల్గొన్న రామారావు తదితరులు

గాజువాక: అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు పేదలకు సకాలంలో, సక్రమంగా చేరాలని గాజువాక పీహెచ్‌సీ డెవలప్‌మెంట్ సొసైటీ చైర్మన్ రాజాన రామారావు అన్నారు. పీహెచ్‌సీ సిబ్బంది శుక్రవారం నిర్వహించిన ఆరోగ్య మేళా ర్యాలీ, సదస్సును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య, ఆరోగ్య సేవలు సకాలంలో అందినప్పుడే ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతమవుతాయన్నారు. జిల్లా అదనపు డీఎం అండ్ హెచ్‌వో డాక్టర్ సీహెచ్.పూర్ణేంద్రబాబు మాట్లాడుతూ అన్ని రకాల ఆరోగ్య సేవలు, నిర్దేశించిన లక్ష్యాలను ఆన్‌లైన్‌లో ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ వై.రామకృష్ణ మాట్లాడుతూ వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. డాక్టర్ పద్మ, సీహెచ్‌వో పి.నాగ అప్పారావు, పీహెచ్‌ఎన్ వై.నాగలక్ష్మి, ఫార్మసిస్టు సూరప్పడు తదితరులు పాల్గొన్నారు.